# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 21 జులై, 2024 | పేజీలు : 7




వివరాలు మెయిన్‌లో...

## మూసీ ప్రాజెక్టును సందర్శించిన కలెక్టర్

# ఎస్ఎల్‌బిసి, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయాలి

## నల్లగొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి : పల్లా నర్సింహారెడ్డి




**ప్రజాపక్షం/దేవరకొండ :** దేవరకొండ, మునుగోడు నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం ఎస్ఎల్‌బిసి, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పూర్తి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. శనివారం పట్టణ నిర్మాణ కౌన్సిల్ సమావేశం పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో నీలా వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన నర్సింహారెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కేవలం కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు మీద శ్రద్ధతో కాలయాపన చేసి, నల్గొండ జిల్లా ప్రాజెక్టులను గాలికొదిలేసిందని అన్నారు. నక్కలగండి ప్రాజెక్టు వద్ద కుర్చీ వేసుకొని కూర్చొని పూర్తి చేస్తానన్న మాజీ సిఎం కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో ఎన్నడూ పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. కాంగ్రెస్ హయాంలో స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో సొరంగ మార్గం టన్నెల్ పనులు పూర్తి దశలో ఉండగా బిఆర్ఎస్ 10ఏళ్ల పాలనలో 10 కిలోమీటర్లు పూర్తి చేయడానికి శ్రద్ధ చూపలేదని అన్నారు. ఎస్ఎల్‌బిసి, నక్కలగండి ప్రాజెక్టులను ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు మళ్లీ అధికారంలోకి రావడం శుభ పరిణామమం అని ప్రజా,రైతు ఆకాంక్షల మేరకు ప్రారంభించిన ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని డిండి ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గ ప్రజలకు సాగు, తాగు నీరు అందించాలని అన్నారు. రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పించన్లు పెంచిన వెంటనే అమలు చేయాలని అన్నారు. రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులు ఇచ్చి ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించి పేద ప్రజలను ఆదుకోవాలని , రైతు బీమా అమలు చేసి అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విభజన హామీలు అమలు చేసి తెలుగు రాష్ట్రాల సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, జిల్లా సమితి సభ్యులు వలమల్ల ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి వెంకట్రాములు, సహాయ కార్యదర్శులు బుచ్చయ్య, నాగేష్, కౌన్సిల్ సభ్యులు మైనోద్దిన్, మల్లేష్, శ్రీను, జ్యోతిబసు, వెంకటయ్య, గెల్వయ్య, గిరిప్రసాద్, శ్రీను, నీలా అనసూయ, పద్మ, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో ముసురు కురిసే..
# రైతన్నల్లో మురిపెం పెరిగే



**ప్రజాపక్షం/నల్లగొండ :** వాతావరణంలో ఏర్పడిన అల్పపీడనం వలన జిల్లాలో గత రెండు రోజులుగా జోరుగా ముసురు వర్షం కురుస్తుంది. ముసురు వర్షంతో రైతన్నల ఆశలు చిగురించనట్లు కావడంతో రైతన్నలంతా మురిపెంలో మునిగిపోతున్నారు. వర్షాకాలం సీజన్‌లో కార్తెలు నమ్ముకొని పంటలు సాగు చేస్తున్న రైతన్నలకు ఈసారి అన్ని కార్తెలు ముఖం మీద ఉమ్మినట్లుగానే ఉండటంతో పెట్టుబడులు పెట్టి వ్యవసాయం సాగు చేస్తున్న రైతులకు ఆశలు అడియాశలు అయిపాయే. పత్తి గింజలు నాటి మొలకెత్తే సమయంలోనే మబ్బులు చాటేశాయి. నార్లుపోసి నాటేసే సమయానికి ఎండలు రావడంతో నార్లు ఎండిపోయి దున్నిన పొలాలన్ని నోర్లు తెరుచుకున్నాయి. ఈ యేడాది వ్యవసాయ సాగు సాగనట్లు ఉందని రైతులు, రైతు కూలీలంతా ఆందోళన చెందుతున్న సమయంలో వాతావరణంలో వచ్చిన మార్పులు అల్పపీడనంతో ముసురు వర్షం ఎడతెరిపి లేకుండా రావడంతో రైతన్నలు ఆశలు మురిపెం మరింత పెరిగాయి. గత రెండు రోజుల నుంచి కురుస్తున్న ముసురుతో పంట సాగుకు పెద్దగా ఉపయోగం లేకపోయినప్పటికీ పత్తి చేళ్లు ఆరు తడి పంటలకు ఆసరాగా ఉంటుందని రైతన్నలు అంటున్నారు. ఏదేమైనా వర్షాల కోసం ఎదురు చూస్తున్న రైతులకు ఈ ముసురు ఎంతో కొంత ఆసరాగా ఉంటుందని రైతున్నలు సంతోషిస్తున్నారు. అయితే జిల్లాలో కురిసిన వర్షాపాతం మండలాల వారిగా ఈ విధంగా నమోదైంది. వేములపల్లి 31.5 మి.మీ అత్యధికంగా వర్షాపాతం నమోదు కాగా నేరేడుగొమ్ము మండలంలో 1.3 మి.మీటర్ల అతి తక్కువ వర్షాపాతం నమోదు కావడం జరిగింది. అయితే జిల్లా మొత్తం వర్షపాతం 472.4 మి.మీ నమోదు కాగా శనివారం సగటు వర్షపాతం 14.8 మి.మీ నమోదైంది. దామరచర్ల 30.2, నల్లగొండ 29.9, కేతేపల్లి 27.8, మాడుగులపల్లి 27.8, తిప్పర్తి 26.5, కనగల్ 23.4, మునుగోడు 23.3, మిర్యాలగూడ 21.8, నకిరేకల్ 20.5, త్రిపురారం 20.2, నిడమనూరు 19.6, చండూర్ 18.1, నార్కెట్‌పల్లి 16.7, కట్టంగూర్ 16.5, అనుముల 15.4, అడవిదేవులపల్లి 12.6, శాలిగౌరారం 11.5, చిట్యాల 10.4, గుండ్లపల్లి 8.8, మర్రిగూడ 7.6, గుర్రంపోడ్ 7.3, నాంపల్లి 7.0, తిరుమలగిరి సాగర్ 6.6, గట్టుపల్ 6.3, పి ఎ పల్లి 5.2, పెద్దవూర 4.9,చింతపల్లి 4.9, చందంపేట 3.5, దేవరకొండ 2.8, కొండ మల్లేపల్లి 2.5 మి.మీటర్ల వర్షాపాతం నమోదైంది.

# డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే ధ్యేయం



* గంజాయి అమ్ముతున్న ఐదుగురు వ్యక్తులు అరెస్ట్ : రిమాండ్
* గంజాయి వాడుతున్న 35 మంది వ్యక్తులకు కౌన్సిలింగ్
* విలేకరుల సమావేశంలో వివరాలు తెలిపిన జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్

వివరాలు మెయిన్‌లో...

# జీతాలు తీసుకుని ఉద్యోగాలకు రాకుంటే ఇంటికే

★రుణమాఫీ డబ్బులు జమకాకుంటే ఫిర్యాదు చేయవచ్చు

★ వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని తనిఖీ చేసి విధులకు రాని ఉద్యోగిని సస్పెండ్ చేసిన కలెక్టర్



**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** ప్రభుత్వం సంస్థలలో ఉద్యోగులుగా చేరి ప్రతి నెల నెలా డబ్బులు తీసుకొని విధులకు హాజరు కాకుం టే ఇంటికి పంపిస్తానని జిల్లా కలెక్టర్ సి.నారా యణరెడ్డి హెచ్చరించారు. పనివేళల్లో కా ర్యాలయంలో ఉండకపోయినా, ఎలాంటి సమాచారం లేకుండా, ముందస్తు అను మతి లేకుండా విధులకు గైర్హాజరైనట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఏ శాఖ ఉద్యోగులనైనా వదిలిపెట్టేది లేదన్నారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే ఆయన అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పనితీరుపై సమీక్షించారు. ప్రధానంగా ప్రభు త్వ ఆసుపత్రి, ప్రభుత్వ బడులు తనిఖీ చేయడమే కాకుండా ప్రతి ప్రభుత్వ శాఖ కార్యాలయాలను అకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని అకస్మి కంగా తనిఖీ చేయగా కార్యాలయంలో పరి పాలనాధికారిగా పనిచేస్తున్న అబ్దుల్ మన్నన్ గత మూడు రోజుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా, సెలవులు సైతం పెట్టకుండా విధులకు గైర్హా జరు కావడంతో ఆగ్రహానికి గురైన కలెక్టర్ అక్కడికక్కడే సస్పెండ్ చేశారు. అనంతరం కార్యాలయంలో సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, రైతు రుణమాఫీకి సంబంధించి ఏర్పాటు చేసిన ఫిర్యాదుల విభాగాన్ని తనిఖీ చేశారు. రుణ మాఫీ డబ్బులు జమ కాలేదని కార్యా లయా నికి వచ్చే రైతులకు పూర్తిస్థాయిలో సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను రెండు ఫోన్ నెంబర్లు తక్షణమే ఏర్పాటు చేయాలని, వాటిని నమోదు చేసేందుకు, మాట్లాడేందుకు ఇద్దరు చొప్పున నలు గురు ఉద్యోగులను ఏర్పాటు చేయాలని, రైతులకు వెంటనే వివరాలు తెలియజేసేం దుకు కంప్యూటర్, లేదా ల్యాప్టాప్ లో లాగిన్ అయి వారి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే సమ యం లో తనకు రుణమాఫీ డబ్బులు 96,500 జమ కాలేదని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి కార్యాలయానికి వచ్చిన చింతమల్ల సందీప్ కుమార్ తో జిల్లా కలెక్టర్ మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే ఆ రైతుకు సంబంధించిన బ్యాంకు మేనేజర్ లేదా వ్యవసాయ అధికారితో మాట్లాడి లాగిన్ లో పరిశీలించి సమస్యను పరిష్కరించాలని పక్కనే ఉన్న వ్యవసాయ శాఖ ఏడి హుస్సేన్ బాబును ఆదేశించారు. రుణమాఫీ కి సంబంధించి ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే గతంలోనే జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్ 7288800023 కు ఫోన్ చేయాలని జిల్లా రైతులకు సూచించారు.

# పేదలకు అండ ఎర్రజెండా




సీపీఐ మండల కార్యదర్శి మహ్మద్ సయ్యద్

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** పేదలకు అండగా ఎర్ర జెండా నిలుస్తుందని సీపీఐ మిర్యాలగూడ మండల కార్యదర్శి మహ్మద్ సయ్యద్ తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పార్టీ నిర్మాణ సమావేశం ఈ నెల 21న ఉదయం 10గంటలకు పార్టీ కార్యాలయం లో జరుగుతుందన్నారు. ఎన్నికల హామీలు సమగ్రం గా అమలు జరిపినప్పుడే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా మన్ననలను పొందుతుందన్నారు. మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సమా వేశంలో చర్చించి భవిష్యత్తులో పోరాట కా ర్యాచరణ రూపొందిస్తున్నారు. సమావే శంలో సభ్యులు సకాలంలో హాజరు కావా లని కోరారు. సమావేశంలో ముఖ్య అతిథు లుగా పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి స త్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంక టేశ్వర్లు హాజరవుతారని అన్నారు. సమావే శంలో దళిత హక్కుల పోరాట సమితి నియో జకవర్గ కన్వీనర్ వల్లంపట్ల వెంకన్న, ఏఐటీయూసీ నాయకురాలు బంటు రాజేశ్వరి పాల్గొన్నారు.

# రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి



**ప్రజాపక్షం/వేములపల్లి :** కొత్తగా రైతు బీమాకు దరఖాస్తు చేసుకునే రైతులకు ధరణి పోర్టల్ అందుబాటులోకి వచ్చిందని వ్యవసాయ అధికారి బుషేంద్రమని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్త రైతులతో పాటు గతంలో రైతు బీమా పొందలేక పోయినా రైతులు బీమా కోసం దరఖాస్తు చేసుకోనే అవకాశం ప్రభుత్వం కల్పిస్తోందని ఈ అవకాశాన్ని రైతులు ఈనెల 20 నుండి ఆగస్టు 5వ తారీఖు వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు అర్హులన్నారు దరఖాస్తు చేసుకునే రైతులు పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ నామిని ఆధార్ కార్డు జిరాక్స్ రైతు బీమా దరఖాస్తు ఫారంతో జతచేసి పట్టాదారు స్వయంగా క్లస్టర్ వ్యవసాయ విస్తరణ సంప్రదించాలని సూచించారు.

# అమ్మమాట అంగన్‌వాడీ బాట



**ప్రజాపక్షం/వేములపల్లి:** మండలంలోని బుగ్గబాయి గూడెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో శనివారం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. సిడిపిఓ చంద్రకళ మా ట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలు ,బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం గురించి పాటిం చవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత, ఏఎన్ఎం శైలజ, టీచర్స్ రోజా,పద్మ, తల్లులు భవాని,చంద్రకళ,సౌజన్య, అనిత,లక్ష్మీ, శివాని తదితరులు పాల్గొన్నారు.

# నేడు మల్లేపల్లిలో రుణమాఫీ సంబరాలు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** నేడు మల్లేపల్లిలో రైతు రుణమాఫీ సంబరాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం ట్రాక్టర్లతో మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుండి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ హాజరవుతున్నందున మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు రైతులతో కలిసి పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి



**ప్రజాపక్షం /మునుగోడు :** ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని కోతులారం గ్రామంలో కోతులారం గ్రామ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులతో పాటు మెరిట్ విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటును అందించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నూతనంగా అడ్మిషన్ పొందిన చిన్నారి విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు ఐటి కంపెనీల ఉద్యోగులు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు వ్యాపారవేత్తలు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కుకుట్ల నరసింహ, మాజీ సర్పంచ్ జాజుల పారిజాత,సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్,మాజీ సర్పంచ్ జాజుల వెంకటేష్,గురజ నరసింహ గౌడ్,కిస్టాపురం మాజీ ఎంపీటీసీ బీమనపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలి : ఆర్‌డిఓ



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి సంరక్షించాలని ఆర్డీవో శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం మండలంలోని ఊట్లపల్లి గ్రామంలో మేధా ఫౌండేషన్, మెగా డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీల ఆధ్వర్యంలో 2వేల మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టగా ఆర్డీవో పాల్గొని మొక్కలను నాటి మాట్లాడారు. చెట్లను నరకడం వల్ల వాతావరణంలో పెను మార్పులు సంభవించి భవిష్యత్ తరాల వారికి ప్రమాదాలను అందించే వారమవుతామని, ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా మొక్కలను నాటి వాటిని పరిరక్షించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, మాజీ సర్పంచ్‌లు మేడ సురేందర్‌రెడ్డి, తక్కెళ్ల పల్లి శ్రీను, హెచ్ఎం మంగ్యానాయక్, నాయకులు రవినాయక్, సీహెచ్.రవికుమార్, అంజి, వేణు, నాగరాజు, నాగేంద్రబాబు, కిరణ్ పాల్గొన్నారు.

# నోడల్ అధికారులను ఎంఇఒలుగా నియమించాలి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న మండల నోడల్ అధికారులను ఎంఈఓలుగా నియమించాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్ కోరారు.శనివారం ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క మండల విద్యాధికారులకు నాలుగు నుంచి ఆరు మండలాలకు ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించడంతో పాఠశాలల పర్యవేక్షణ లేక విద్యావ్యవస్థ నిర్వీర్యం అవుతుందన్నారు. ఎంఈవో పోస్టులను రెగ్యులర్‌గా నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అప్పటి వరకు నోడల్ అధికారులుగా కొనసాగుతున్న సీనియర్ ప్రధానోపాధ్యాయులనే మండల విద్యాధికారులుగా నియమించాలన్నారు. కార్యక్రమంలో గోపినాయక్, మక్తనాయక్, శ్రీనునాయక్, సైదానాయక్, జామ్లానాయక్, మోతిలాల్ పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల చేతిల్లోనే పిల్లల భవిష్యత్తు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** బడికి వచ్చేటువంటి విద్యార్థుల భవిష్యత్తు వారి తల్లితండ్రుల చేతుల్లోనే ఆధార పడి ఉంటుందని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వర్‌రావు నాయక్ అన్నారు. శనివారం పాఠశాలలో విద్యార్థుల తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తల్లితండ్రులు బాధ్యతగా వారి పిల్లలను క్రమం తప్పకుండా బడికి పంపడంతో పాటు వారి విద్య బుద్ధులను గమనిస్తూ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వారికి సూచనలు చేయాలని అన్నారు. విద్యార్థులు బడి నుండి వచ్చిన తర్వాత వారిని ఇంటి వద్ద హోంవర్క్ చేయించి, చదివిపించాలని అన్నారు. పిల్లలకు సెల్ ఫోన్లు, మోటార్ సైకిళ్లు ఇవ్వవద్దని అన్నారు. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లితండ్రులు కూడా విద్యార్థులపై శ్రద్ధ చూపిస్తే వారికి బంగారు భవిష్యత్తు కల్పించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధన్‌రెడ్డి, నిర్మల, బాలాజీ, జానునాయక్, విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లు గౌతంరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్కీం వర్కర్లు అయిన అంగన్‌వాడిలు, ఆశాలు, మధ్యాహ్న భోజన కార్మికులు, వీవోఏలు, ఆర్పీలు, జాతీయ ఆరోగ్య కార్మికుల సమస్యలను వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాలను కోరారు. కార్యక్రమంలో బావండ్ల పాండు, ఎండి.అంజాద్, బాషా, ఉన్నం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/మాడుగులపల్లి :** మాడుగులపల్లి మండల కేంద్రానికి చెందిన మాడుగుల చంద్రమౌళి శుక్రవారం అనారోగ్యంతో మరణించాడు.మాజీ జడ్పీటిసి పుల్లెంల సైదులు మంత్రి కోమటిరెడ్డి వెం కటరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి శనివారం 50 వేల రూపాయలు ఆర్థికసాయం అందించి పిల్లల చదువుల కోసం అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న,అర్రూరి నరేష్, కంకణాల నాగిరెడ్డి,కట్ల వెంకట్ రెడ్డి,వెంకటయ్య,కుమార్, శ్రీను, యల్లయ్య, జానకి రాములు,శ్రీను, కోటేశ్ , కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**ప్రజాపక్షం/మర్రిగూడ :** మండలంలోని కొండూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు విద్యార్థులతో ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. లైన్స్ క్లబ్, హైదరాబాద్ స్పాన్సర్ చేసిన బ్యాగ్స్, దివిస్ కంపెనీ వారు స్పాన్సర్ చేసిన వాటర్ ఫిల్లర్, వాటర్ బాటిల్స్, తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. లైన్స్ క్లబ్, దివిస్ కంపెనీ వారికి తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు వివిధ రకాలుగా సహాయ సహకారాలు అందుతాయని మన పాఠశాలలో విద్యార్థులను బడికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్ శ్రీనివాసరావు, కె లక్‌పతి, విద్యార్థులు ఉన్నారు.

# ఎగ్జిబిషన్ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/మర్రిగూడ :** తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఎగ్జిబిషన్ భాగ్యనగరంలోని ఎల్బీనగర్ ప్రాంతంలో 26,27,28 తేదీలలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణలోని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమాని స్థానిక సిఐ నవీన్‌కుమార్ , ఎస్ఐ రంగారెడ్డి పోస్టర్ ఆవిష్కరించి ఫోటోగ్రాఫర్స్ బాగోగులు తెలుసుకొని పెళ్లిలో సీజన్లో రోడ్లపై జాగ్రత్తగా వెళ్లి ప్రమాదాలు జరగకుండా వృత్తి నిర్వహించాలని ఫోటోగ్రాఫర్లు సూచించారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ మండల అధ్యక్షులు సుందర్ ప్రధాన కార్యదర్శి శేఖర్ లక్ష్మయ్య కిషోర్ రవి నగేష్ రాంబాబు శ్రీరాములు , ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

# మాజీ వైస్ ఎంపిపి వెంకటేశ్వర్లకు సన్మానం

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : మండల వైస్ ఎంపిపి గా మండల ప్రజలందరికి నిస్వార్ధమైన సేవలందించి పదవి కాలం పూర్తి అయిన సందర్భంగా మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లును శనివారం ఆయన స్వగ్రామం అయిన గుమ్మడవెల్లి గ్రామ ప్రజలు, అధికారులు ఆయనకు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ మండల అభివృద్ధితో పాటు గుమ్మడవెల్లి గ్రామ ప్రజల అభివృద్ధికి తోడ్పడిన తాజా మాజీ వైస్ ఎంపిపి



వెంకటేశ్వర్లు రాబోయే రోజుల్లో రాజకీయంగా ఉన్నతమైన పదవులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, మాజీ సర్పంచ్ ఆదిరాల రాము, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, బొడ్డుపల్లి రామకృష్ణ, బొడ్డుపల్లి స్వామి, కళమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలో అమ్మమాట



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : పట్టణంలోని 8,21,16 వార్డులకు చెందిన అంగన్‌వాడి సెంటర్‌లలో అమ్మ మాట అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఆయా సెంటర్‌ల పరిధిలో అంగన్‌వాడి సెంటర్లు కల్పిస్తున్న సౌకర్యాలపై అవగాహన కల్పించి అక్షరభ్యాసం,పౌష్టికాహార ప్రాధాన్యత తెలియ జేశారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సోమమ్మ,కౌన్సిలర్లు చిలకబత్తిని సౌజన్య, కారింగుల విజయ,వీర్లపాటి గాయత్రిభాస్కర్,టీచర్లు సరళ, స్పందన,ఆకుల రజని,ఇట్టి మళ్ల రేణుక,మీసాల నాగమణి, సిహెచ్ శాంత, ఆయాలు ఉమా,జీవమ్మ,భారతమ్మ, రాణి పాల్గొన్నారు.

## రైతు భీమాకు దరఖాస్తులు చేసుకోవాలి



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : రైతు భీమా కొత్త పాలసి సంవత్సరం ఆగస్టు 14 వ తేది నుండి ప్రారంభం అవుతున్నందున రైతు భీమాకు సంభంధించి కొత్త అప్లికేషన్లు మండల పరిధిలోని మూడు క్లస్టర్లలో సోమవారం నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఎస్. వెంకన్న తెలిపారు. ఇంతకు ముందు సంవత్సరాలలో రైతు భీమా పథకంలో దరఖాస్తు చేసుకోని వారు, జూన్ 28వ తేది 2024 వరకు డిజిటల్ సంతకం అయ్యి కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన అన్నారు. రైతు భీమా అప్లికేషన్ ఫారంతో పాటు రైతు పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్లు జతపరిచి సంభందిత వ్యవసాయ విస్తరణ అధికారులకు ఇవ్వాలని ఆయన మండల రైతులను కోరారు.

## కులగణన చేస్తే ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి బిసిలు

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

ప్రజాపక్షం/సూర్యాపేట: దేశంలో బిసిల కుల గణన జరిపితే ఆశించే స్థాయి నుండి శాసించే స్థాయికి బిసిలు ఎదుగుతారని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఈనెల 14న చేపట్టిన బిసి కుల గణన సాధన యాత్ర ముగింపు సభలో ఆయన మాట్లాడారు. బిసిలకు జనాభా ప్రతిపదికన మన వాటా రిజర్వేషన్లు మనకు దక్కాలంటే బిసిలు ఐక్యంగా ఒక్కటవ్వాలన్నారు. దేశంలో కుల గణన చేపడితే 60శాతంపైగా ఉన్న బిసిలే ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ఉండాలన్నారు. రాజీకయ పార్టీలు బిసిల లెక్కలు తెలిస్తే జనాభా దామాషా ప్రకారం మనకు రావాల్సిన 50 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సి వస్తుందని బిసిల లెక్కలు తియకుండా తొక్కి పదుతున్నారని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బిసి గణన చేస్తామని ప్రకటించిన బిజెపి అధికారంలోకి రాగానే మాట మార్చి బిసి కులాల లెక్కలు తీస్తే దేశ సమగ్రత దెబ్బతింటుందని కొత్త రాగం అందుకుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర



ప్రభుత్వం బిసి కులగణన చేసి బిసిలకు సామాజిక న్యాయం జరిగేలా చూడాలని లేదంటే బిజెపి బిసి వ్యతిరేక పార్టీగా నాటి మండల్ కమిషన్ నుండి నేటి మోదీ ప్రభుత్వం వరకు చరిత్రలో మిగిలిపోతుందన్నారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం బిసి జన గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర మల్సూర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు చల్లమల్ల నర్సింహ్మ, జిల్లా గౌరవ అధ్యక్షులు బైరు వెంకన్న గౌడ్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు, నాయకులు విక్రం, శ్యామ్, గణేష్ చారి, బాలరాజు, తన్నీరు రాంప్రభు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారి చేయూత



ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ : బ్యాంకు ఆఫ్ బరోడా 117వ వార్షికోత్సవం సందర్భంగా రాయిని గూడెం శాఖవారు మండలంలోని గోపాలపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ.10వేల విలువైన బ్యాగులు,నోట్ పుస్తకాలను బ్యాంకు మేనేజర్ ఎం.శ్రీకాంత్, ఎంఈవో ఎం.సైదానాయక్ శనివారం విద్యార్థులకు అందచేశారు. వారు మాట్లాడుతూ పేద పిల్లల విద్యా అవసరాలకు తోడ్పడటం ఆనందంగా ఉందన్నారు.కార్యక్రమంలో హెచ్ఎం కళింగరెడ్డి, ఉపాధ్యాయులు ఎన్.సైదిరెడ్డి,షేక్ మాభాషా పాల్గొన్నారు.

## సామూహిక అక్షరభ్యాసాలు

ప్రజాపక్షం/నేరేడుచర్ల : జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా అంగన్‌వాడి కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న అమ్మమాట అంగన్‌వాడిబాట కార్యక్రమాన్ని మండలంలోని పెంచికల్ దిన్నె సెక్టార్ పరిధిలోని కల్లూరు అంగన్‌వాడి కేంద్రం 2లో శనివారం నిర్వహించారు. అంగన్‌వాడికేంద్రంలోని పిల్లలకు సామూహిక అక్షరభ్యాస్యం నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం బి.వెంకటనర్సయ్య,అంగన్‌వాడి టీచర్లు ఉప్పెల్లి సుజాత,జూలకంటి దేవికలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు ఉచిత పాఠశాల విద్యను తీసుకవచ్చిందని ఇట్టి అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడి కేంద్రంలోని పాఠశాలకు చేర్పించి సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలోఅంగన్‌వాడి హెల్పర్స్,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టీ స్టాల్ వద్ద ఆర్‌డిఆర్ సందడి



ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: నిత్యం బిజీబిజీగా గడిపే మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి శనివారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులోని ఓ టీస్టాల్ వద్ద సందడి చేశారు. వ్యవసాయ మార్కెట్ రోడ్డులో పూడిపోయిన నాళాను పునరుద్దరించే పనులను మున్సిపల్ అధికారులతో చేయించిన ఆయన జోరుగా వర్షం పడుతుండడంతో సమీపంలోని టీ స్టాల్ వద్దకు తన అనుచరులతో చేరుకున్నారు. టీ స్టాల్ నిర్వాహకునితో వ్యాపార బాగోగులను తీసుకున్న ఆయన అక్కడ వేడి వేడిగా తయారై ఉన్న సమోసాను తింటూ.. చాయ్ తాగుతూ సరదాగా గడిపారు. తనతో పాటు అనుచరులు, మీడియా మిత్రులకు, దారి వెంట వెళ్తు తనను చూసేందుకు వచ్చిన వారందరికి సమోసాలు తినిపించి, చాయ్ తాపించారు. వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పనిలో పనిగా అక్కడికి చేరుకున్న వారు తమ సమస్యలను ఆయనకు మొరపెట్టుకోగా అవి వింటూ పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం దామోదర్ రెడ్డితో అభిమానులు సెల్ఫీ దిగేందుకు పోటిపడ్డారు.

## ట్రై సైకిళ్ల అందజేత

ప్రజాపక్షం/మునగాల:మండల కేంద్రంలోని ప్రముఖ క్రైస్తవ సంస్థ పెనుయేలు వర్షిప్ సెంటర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ అధ్యక్షులు పాస్టర్ జెజె సామ్యూల్ సన్ శనివారం ఇద్దరు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేశారు. గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామానికి చెందిన మోటం లక్ష్మమ్మ, కల్లెం లచ్చమ్మలు దివ్యాంగులు కావడంతో వారికి సంస్థ నుండి ట్రై సైకిళ్లు ఇవ్వాలని కోరడంతో తాము అందజేసినట్లు ఆయన తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమంలో తమ సంస్థ ఎప్పుడు పేదలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కల్లెం ఎలియా, సుధాకర్, లూక, రాజు, సుజాత, కవిత పాల్గొన్నారు.

## అధికారులను సంప్రదించండి

### వ్యవసాయ అధికారి నాగేశ్వర్‌రావు

ప్రజాపక్షం/డిండి: ప్రభుత్వం లక్ష లోపు రైతుల వ్యవసాయ రుణాలను మాఫీ చేయగా, రుణమాఫీ లిస్టులో పేర్లు లేని మండల రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు శనివారం తెలిపారు. రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకొని ఏఈవోలు ఆన్‌లైన్ చెక్‌చేసి సమస్య ఎక్కడ ఉందో తెలియజేస్తారని రైతులందరూ ఈ విషయాన్ని గమనించి ఆందోళన చెందకుండా సమస్యను పరిష్కరించుకుందుకు అధికారులను కలిసి గ్రీవెన్స్‌లో అప్లికేషన్ ఇవ్వాలని తెలిపారు.

## ఫేక్ మెసేజ్‌లు ఓపెన్ చేయవద్దు



ప్రజాపక్షం/డిండి: ప్రభుత్వం రైతాంగానికి లక్ష లోపు బ్యాంకుల్లో పంట రుణాలున్న రైతుల రుణాలను మాఫీ చేసిన తరుణంలో ఇదే అదునుగా కొంత మంది సైబర్ నేరస్తులు వివిధ రకాల బ్యాంక్‌ల లోగోస్ వాట్సాప్ ప్రొఫైల్ పిక్స్ పెట్టి రైతు రుణమాఫీ అంటూ ఎవరైనా ఫోన్‌కాల్ చేసి ఓటిపిలు అడిగి రైతుల ఖాతాల్లోని డబ్బులు కొట్టేసే ప్రమాదం ఉందని ఎలాంటి వ్యక్తిగత సమాచా రాన్ని అనుమానితులకు తెలపకుండా సమాచారం సంబంధిత బ్యాంక్ వారిని సంప్రదించాలని, ఎవరైనా ఇటువంటి సైబర్ నేరానికి గురైతే వెంటనే హెల్ప్‌లైన్ నెంబర్ 1930కు కాల్ చేసి లేదా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని రైతులకు, ప్రజలకు డిండి ఎస్ఐ రాజు తెలిపారు.

## నేడు సిపిఐ పట్టణ కౌన్సిల్ సమావేశం



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: సిపిఐ సూర్యాపేట పట్టణ నిర్మాణ విస్తృత స్థా యి కౌన్సిల్ సమావేశం నేడు (ఆది వారం) జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్‌లో నిర్వహిస్తున్నట్లు పార్టీ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు హాజరు కానున్నారని చెప్పారు. కౌన్సిల్ సభ్యులు, ప్రజా సంఘాల బాధ్యులు సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, ప్రజా సమస్యలపై భవిష్యత్ కార్యచరణను రూపొందించనున్నట్లు తెలిపారు.

## నూతన టెక్నాలజీతో ముందుకు



ప్రజాపక్షం/సూర్యాపేట: ఇంజనీరింగ్ కళాశాలలో నాణ్యమైన విద్యతో పాటు నూతన టెక్నాలజీతో ముందుకు వెళ్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ముత్యాల రాజు, డైరెక్టర్ డాక్టర్ కిరణ్ కుమార్‌లు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్‌వి ఇంజనీరింగ్ కళాశాలలో 202425 విద్యా సంవత్సరానికి టిజిఐసెట్ మొదటి విడత కౌన్సిలింగ్‌లో 300కుపైగా బిటెక్ అడ్మిషన్లు వచ్చినందున కేక్ కట్ చేసి ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్లాస్ వర్క్‌తో పాటు వివిధ రంగాల్లో విద్యార్థులకు నైపుణ్యత పెంపొందించుటకు ప్రతి సంవత్సరం 35 రకాల ప్రోగ్రామ్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతన టెక్నాలజీతో వర్క్స్ షాప్ నిర్వహించడంతో పాటు ఇండస్ట్రియల్ విజిట్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 202324 విద్యా సంవత్సరంలో 200 మందికి పైగా విద్యార్థులకు ఉన్నత కంపెనీల్లో ప్లేస్‌మెంట్ కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి పాలనలో మహిళలకు రక్షణ కరువు




ప్రజాపక్షం/కోదాడ : కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు రక్షణ కరువైందని,లైంగిక వేధింపులు, హత్యలు, అత్యాచారాలు,గృహహింస మరింత పెరిగాయని పివోడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు జి.ఝాన్సీ అన్నారు.శనివారం పట్టణంలో లాల్ బంగ్లాలో జరుగుతున్న ప్రగతిశీల మహిళా సంఘం( పివోడబ్ల్యూ) జిల్లా 7వ మహాసభల్లో పాల్గొని ఆమె మాట్లాడుతూ స్త్రీ పురుష సమానత్వం కోసం,సామాజిక,ఆర్థిక,రాజకీయ రంగాలలో సమభాగస్వామ్యం కోసం గత అర్ధశతాబ్దంలో పివోడబ్ల్యూ అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు.లైంగిక వేధింపుల నిరోధక చట్టం, గృహహింస నిరోధక చట్టాల కోసం వాటి అమలు కోసం పివోడబ్ల్యూ బలమైన పోరాటాలు చేసిందని తెలియజేశారు.మహిళలకు 33 శాతం రిజర్వేషన్ పార్లమెంట్‌లో చట్టం చేసిన అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళా మల్లాయోధులపై బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ వేధింపులకు పాల్పడ్డారని,లైంగికవేధింపుల చట్టం ఉన్నప్పటికి అతనిపై ఎలాంటి కేసులు నమోదు చేయలేదన్నారు. లైంగిక వేధింపుల చట్టం కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి దేవిడ్‌కుమార్,పివోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల సర్పమ్మ, మేకల రాజేశ్వరి,జిల్లా కమిటీ సభ్యులు పులుసు సుజాత,బయ్య జయమ్మ,పోలేబోయిన ఐలమ్మ, లక్ష్మీ, శాంతమ్మ, గంట కావ్య, సైదమ్మ, లింగమ్మ, సామ ఉపేంద్ర, జయసుధ, సంపూర్ణ పాల్గొన్నారు.

## మెరుగైన విద్య కోసం భాగస్వాములు కావాలి



ప్రజాపక్షం/కోదాడ : పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు పని చేయడంతో పాటు తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని ఎంఈవో సలీం షరీఫ్ అన్నారు.శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.పాఠశాలలో మంచినీటి వసతి సదుపాయం,మధ్యాహ్నం భోజనం రుచి శుచిగా ఉండాలని,విద్యార్థులు తమ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని తల్లిదండ్రులు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. విద్యార్థుల హాజరు,ప్రవర్తన,పాఠశాలలో వసతుల కల్పన, అభివృద్ధి గురించి చర్చించడం జరిగింది. ప్రతినెల మూడవ శనివారం తల్లిదండ్రులు సమావేశానికి హాజరు కావాలని,ఇంటిదగ్గర విద్యార్థులను తల్లిదండ్రులు చదివించడానికి శ్రద్ధ వహించాలని పాఠశాల ఇంచార్జి హెచ్‌ఎం మార్కండేయులు కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లింగయ్య, రామకృష్ణ, పూర్ణచంద్రరావు,బడుగుల సైదులు, జానకిరామ్, పాండురంగ్య, వీరబ్రహ్మచారి, వేణు,నరసయ్య, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీవాసవి సేవాసమితి జిల్లా కన్వీనర్‌గా బచ్చు పురుషోత్తం



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: సూర్యాపేట జిల్లా శ్రీ వాసవి సేవా సమితి కన్వీనర్‌గా బచ్చు పురుషోత్తంను నియామకం చేస్తూ ఆ సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బచ్చు పురుషోత్తం మాట్లాడుతూ నాపై నమ్మకంతో నియమించి శ్రీ వాసవి సేవా సమితి ద్వారా సేవ చేసే అవకాశం లభించడం అదృష్టమన్నారు. తన నియామకానికి సహకరించిన సమితి గౌరవ చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్, జాతీయ అధ్యక్షులు సురేష్ శెట్టిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పలువురు పట్టణ ప్రముఖులు పురుషోత్తం ఎన్నికల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో పని చేస్తున్నా మార్కెట్ స్వీపర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, డైరెక్ట్ ఆఫీస్ ద్వారా లైసెన్స్ ఇవ్వాలని కోరుతూ శనివారం ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో మార్కెట్ సెక్రటరీ డి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంపటి గురూజీ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్లను షెడ్యూల్ బాజితాల్లో చేర్చాలని, స్వీపర్లకు పని భద్రత కల్పించాలని, దడవాయి కార్మికులకు డ్యూటీ వేసిన విధంగా స్వీపర్లకు డ్యూటీలు వేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్‌లో సిసి కెమెరాలు లేకపోవడంతో ధాన్యం ఖరీదుదారులకు కాకుండా మరో ఖరీదుదారు అక్రమంగా ధాన్యం ఎగుమతి చేయడంతో స్వీపర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. వెంటనే సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. స్వీపర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వీపర్స్ యూనియన్ అధ్యక్షురాలు కస్తాల శారద, కార్యదర్శి గ్యార ఉపేందర్, నాయకులు ఆరే సత్తెమ్మ, వంగూరి శాంతి, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతో కోర్టు భవన నిర్మాణాన్ని నిర్మించాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్‌రెడ్డి



ప్రజాపక్షం/కోదాడ : పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న కోర్టు భవన నిర్మాణ పనులను నాణ్యతతో నిర్మించాలని,ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డి అన్నారు. జిల్లా జడ్జిగా బాధ్యతలు స్వీకరించి శనివారం కోర్టులను సందర్శించేందుకు మొదటిసారిగా వచ్చిన సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్,అడిషన్ జూనియర్ సివిల్ జడ్జి భవ్యాలు జిల్లా ప్రధాన న్యాయమూర్తికి పుష్పగుచ్ఛాలు అందచేసి స్వాగతం పలికారు. ఆయన కోర్టు పరిసర ప్రాంతాలతో పాటు నూతనంగా నిర్మించే కోర్టు స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. బార్ అసోసియేషన్ సభ్యులు నూతన భవన నిర్మాణంలో నాణ్యత లోపించకుండా ఎప్పటికప్పుడు శ్రద్ధ చూపాలన్నారు. కోర్టులో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ నాయకులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్‌రెడ్డిని బొకేలు అందచేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు,ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి,సిఐ రాము,ఎస్ఐ మల్లేష్,న్యాయవాదులు వెజెళ్ల రంగారావు,ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు,అబ్దుల్‌రహీం,బండి వీరభద్రం, కోదూరు వెంకటేశ్వర్లు,ధనలక్ష్మి ,శరత్‌కుమార్,మురళి,బందారు రమేష్‌బాబు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను అమలు చేయాలి



ప్రజాపక్షం/నేరేడుచర్ల : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు హామీఇచ్చిన ఆరుగ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని బిజెపి రాష్ట్ర నాయకురాలు,నియోజకవర్గ ఇంచార్జి చల్లా శ్రీలతారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణ బిజెపి కార్యాలయంలో పట్టణ, మండల, పాలకవీడు మండల స్థాయి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి 8 ఎంపి స్థానాలను గెలుచుకుందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.కార్యక్రమంలో బాల వెంకటేశ్వర్లు,ఆకుల జగతయ్యగౌడ్,సంకలమద్ది సత్యనారాయణ,పొర్లబోయిన విజయ్‌కుమార్,గుండెడ్డి విజయభాస్కర్‌రెడ్డి,బైరెడ్డి బక్కిరెడ్డి,తాళ్ల నరేందర్‌రెడ్డి,చింతలచెర్వు సతీష్, అంబటి నాగేశ్వరరావు,కాంపెల్లి నారాయణరెడ్డి,నరీనాయక్,నరేందర్‌నాయక్,కిషోర్,నాగిరెడ్డి,నాగయ్య, శంకర్ పాల్గొన్నారు.

## ఆలీస్ ఇంటర్నేషనల్ మినిస్టీస్ రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ బిషప్ దుర్గం ప్రభాకర్



ప్రజాపక్షం/సూర్యాపేట: ఆలీస్ ఇంటర్నేషనల్ మినిస్టిస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బిషప్ డాక్టర్ దుర్గం ప్రభాకర్‌ను నియమిస్తున్నట్లు ఆలీస్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ మెల్‌బోర్న్ఆస్ట్రేలియా, సంస్థ ఫౌండర్, చైర్మన్ సిస్టర్ ఆలీస్ మద్దినేని ప్రకటించారు. శనివారం పట్టణంలోని 4వ వార్డు ఖాసీంపేటలోని బేతెస్థ మినిస్ట్రీస్ 17వ వార్షికోత్సవంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇండియాలో మా సంస్థను ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ సంస్థ ఇచ్చే బాధ్యతను సామాజిక బాధ్యతగా భావించి విజయవంతంగా నిర్వహిస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సిహెచ్ డేవిడ్, సిహెచ్ శ్యాంప్రసాద్, కాంతారావు, గాబ్రియల్, జలగం జేమ్స్ పాల్గొన్నారు.

## మాట నిలుపుకున్న ఎమ్మెల్యే మందుల సామేల్



ప్రజాపక్షం/నూతనకల్ : మండలంలోని అల్లునూరు గ్రామానికి చెందిన ఇరువురు రైతులకు చెందిన నాలుగు గేదేలు విద్యుత్ ఘాతంతోనే ఇటీవల మృతి చెందగా వారిని పరామర్శించి ఆదుకుంటానని హామీ ఇచ్చిన తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ ఆ మాటను నిలుపుకున్నారు. శనివారం అతను ఇచ్చిన మాట ప్రకారం సంబంధిత బాధిత రైతులు దుండిగల లింగరాజుకు ఒక్కొక్క గెదేకు రూ. 40వేల చొప్పున రూ. ఒక లక్ష 20వేలు, మరో రైతు మల్లెబోయిన కాటమయ్యకు రూ. 40వేల రూపాయలను చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కూడా రైతు కుటుంబం నుంచి వచ్చానని చిన్నకారులు రైతులు పడే ఇబ్బందులు తనకు తెలుసకన్నారు. అందుకే వారిని ఆదుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, నాయులు మెంచు చక్రయ్య, కట్టా మల్లారెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

## విద్య ఆవశ్యకతపై అవగాహన



ప్రజాపక్షం/నేరేడుచర్ల : మండలంలోని సోమారం ప్రాథమిక పాఠశాలలో ప్రథమ్ సంస్థ ఆధ్వర్యంలో విద్య ఆవశ్యకతపై తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు సంస్థ ప్రతినిధులు అవగాహన కల్పించారు.మండలంలోని 6 గ్రామాలలో కథల పుస్తకాల కిట్లను ఇవ్వనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ప్రథమ్ సంస్థ రాష్ట్ర ప్రతినిధి రాంబాబు,ప్రోగ్రామ్ అధికారి సుధాకర్,పాఠశాల హెచ్‌ఎం నాగయ్య,ఉపాధ్యాయులు జైహింద్,జిల్లా కోఆర్డినేటర్ అనసూయ,మండల కోఆర్డినేటర్ కలమ్మ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ క్రిష్ణకుమారి,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కేసు పెట్టే నిబంధన లేదు

ప్రజాపక్షం/దేవరకొండ : సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) కింద దరఖాస్తు చేసిన వ్యక్తిపై ఎవరు కేసు పెట్టడానికి వీల్లేదని, అలాంటి నిబంధనలు ఆర్ టిఐ చట్టంలో ఎక్కడా లేవని పంజాబ్, హర్యానా హైకోర్టు పేర్కొందని చట్టం కింద నమోదైన ప్రాథమిక సమాచార నివేదిక(ఎఫ్ఐఆర్) ను కోర్టు కొట్టివేసిందని ఎఫ్‌డబ్ల్యూజే ఆర్‌టిఐ అధ్యక్షులు కొర్ర కిషన్‌నాయక్ తెలిపారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి

ప్రజాపక్షం/మునగాల : రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ శనివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరాలు గడుస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడం వలన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పై చదువుల కొర కు సర్టిఫికెట్స్ అవసరం ఉన్నందున వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ప్రవేశపెట్టినందున ఆ పథకానికి కట్టుబడి వెంటనే బకాయిలు చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలన్నారు.

# ప్రజాపాలన సేవా కేంద్రాలు పకడ్బందీగా పనిచేయాలి

**ప్రజాపక్షం/నల్లగొండ :** రుణమాఫీకి సంబంధించి రైతుల సమస్యలను పరిష్కరించేందుకుగాను ప్రజావాణి కార్యక్రమం నిర్వహించే అన్ని మండల కేంద్రాలు, మున్సిపాలిటీలలో ఫిర్యాదుల విభాగాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన వివిధ అంశాల పై మండల స్థాయి అధికారులతో కలెక్టర్ కార్యాల యం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రుణమాఫీ కింద జిల్లాలో లక్ష రూపాయల లోపు రుణాలు మాఫీ అయిన రైతులు సుమారు 83000 మంది ఉండగా, ఇప్పటివరకు 80 వేలమందికి వారి ఖాతాలలో రుణమాఫీ మొత్తం జమైందని, తక్కిన వారివి వివిధ కారణాల వల్ల జమ కాలేదని, వాటన్నింటిని నిశితంగా పరిశీలించి సోమవారం సాయంత్రం వరకు సమ ర్పించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదుల విభాగాలను అన్ని బ్యాంకులలో సైతం




ఏర్పాటు చేయాలని, బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులు దీనిపై ప్ర త్యేక దృష్టి కేంద్రీకరించి రుణాలను మాఫీ జమ చేయడం లేదా కారణాలను తెలియజేస్తూ నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలోని అర్హులైన రైతులందరితో రైతు బీమా చేయించాలని, నెలాఖరు వరకు రైతు భీమా రెన్యువల్స్ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సోమవారం నుండి ప్రజాపాలన సేవా కేంద్రాలను అన్ని ఎంపిడిఓ కార్యాలయాలు ,మున్సిపాలిటీలలో పకడ్బందీగా పనిచేసేలా చూడాలని ఎంపీడీవోలను, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. నిరంతరం వర్షాలు కురుస్తున్నందున వనమహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమం పై దృష్టి సారించాలని వచ్చేవారం మొత్తం ఆయా శాఖలకు, మండలాలకు నిర్దేశించిన మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేయాలని అన్నారు .మొక్కలు నాటడంతో పాటు, సంరక్షించాలని, గతంలో చెప్పిన విధంగా రహదారులు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, కంపోస్ట్ షెడ్లు,సంపదవనాలు, ప్రభుత్వ సంస్థలలో మొక్కలు నాటాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జెడ్పి సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్‌డిఓ నాగిరెడ్డి ,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానంపై అవగాహన కల్పించాలి



**ప్రజాపక్షం/నల్లగొండటౌన్:** ప్రాణం కోల్పోయిన తరువాత మరోసారి చూసే అవకాశం అందరు కల్పించుకోవాలని అందుకోసం నేత్రదానంపై ప్రజల్లో విస్తృతమైన అవగాహన పెంచాలని లైన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ హరినాథ్ అన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నీలగిరి, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కార్నియల్ కలెక్షన్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఐ బాల్ కలెక్షన్ కిట్టును ప్రారంభించారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరు అందులకు చూపు ప్రసాదించవచ్చని అన్నారు. చనిపోయిన వ్యక్తుల సమాచారం ఈ క్రింది సెల్ నెంబర్లకు అందజేసినట్లయితే వారి నుండి కార్మియల్ సేకరించి నేత్రనిధికి పంపబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి నిమ్మల పిచ్చయ్య, కోశాధికారి మందడి శంకర్ రెడ్డి, గట్టుపల్లి అశోక్ రెడ్డి , రామకృష్ణ ,చిలుకూరు సతీష్ కుమార్, డాక్టర్ పుల్లారావు, డాక్టర్ అనిత రాణి,డాక్టర్ అనూష, డాక్టర్ హితేష్, డాక్టర్ నితీష, డాక్టర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన అన్నెపర్తి యాదగిరి



**ప్రజాపక్షం/చండూరు :** చండూరు మున్సిపల్ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు అన్నెపర్తి యాదగిరి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు , మునుగోడు నియోజకవర్గం పార్టీ ఇంఛార్జ్ డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి చేతుల మీదుగా బిజెపిలో చేరి పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ గత శాసన సభ ఎన్నికల్లో బిఆర్ఎస్‌లో చేరి ఇమడ లేక పోతున్నానని, గతంలో బిజెపిలో పని చేశానని పార్టీ సిద్ధాంత పరంగా పని చేసిన నేను తిరిగి బిజెపిలో చేరడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు పెరిక మునికుమార్, బిజెపి చండూరు మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, యువమోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు సోమ శంకర్, నాయకులు మాదగోని స్వామి, దోటి శివ, సోము రాజు తదితరులు పాల్గొన్నారు.

## శిశు గృహ సేవలు భేష్ : కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

### చిన్నారులతో ఆటలాడుకున్న కలెక్టర్

**ప్రజాపక్షం/నల్లగొండ :** శిశు గృహ, సఖి, స్వధార్ గృహాల పై ఎలాంటి ఆధారం లేని వారికి అండగా ఉంటామనే నమ్మకాన్ని కలిగించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. శనివారం అయన నల్లగొండ జిల్లా కేంద్రంలో ఉన్న బాలసదన్, శిశు గృహ, సఖి, స్వధార్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండ సమీపంలో ఉన్న శిశు గృహ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. శిశు గృహంలో చిన్నారుల సంరక్షణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు వదిలేసిన పిల్లలు, పెళ్లికాకముందే పుట్టిన చిన్నారులను బయట వదిలివేయకుండా శిశు గృహకు తీసుకువచ్చి అప్పగించే విధంగా శిశుగృహపై విస్తృతంగా అవగాహన కల్పించాలని,శిశు గృహ పై మంచి నమ్మకం కలిగించాలన్నారు. శిశు గృహకు వచ్చిన పిల్లలను అవసరమైన



వారికి దత్తత ఇవ్వడం ద్వారా శిశు గృహ పై నమ్మకం కలుగుతుందని చెప్పారు. పిల్లల విషయంలో ఎలాంటి తప్పు జరగకుండా చూ సుకోవాలన్నారు. బాలసదన్, శిశు గృహనిర్వహణ పట్ల ఆయన సంతృప్తివ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రకాశం బజార్ లో ఉన్న సఖి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడున్న మహిళలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## బడి అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి



**ప్రజాపక్షం/మర్రిగూడః** తల్లిదండ్రులు తమ పిల్లల ఎదుగుదల, బడి అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములుగా ఉండాలని మండల నోడల్ ఆఫీసర్ బిట్టు శ్రీను, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మల్లమ్మ, మాజీ ఎంపిటిసి విష్ణు అన్నారు. పాఠశాల విద్యాశాఖ ఆదేశానుసారం శనివారం మండలంలోని దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం అధ్యక్షతన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల విద్యా ప్రగతి పై ఎప్పటికప్పుడు క్లాస్ టీచర్ తో గాని ప్రధానోపాధ్యాయులతో మాట్లాడాలని, ప్రతి ఒక్క తల్లిదండ్రులు ఇంటింట చదువుల పంట యాప్ ను డౌన్లోడ్ చేసుకోని విద్యార్థుల విద్యా ప్రగతిలో తోడ్పాటు అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్యను అందిస్తామని గ్రామంలో ఎవరు కూడా తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపవద్దని తల్లిదండ్రులను కోరారు.తమ పిల్లల విద్యా ప్రగతికి తామే భరోసా ఇస్తున్నామని పిల్లలకు చదువు రాకుంటే అడగవచ్చని ఆ బాధ్యత తమదేనని కనుక రోజు క్రమం తప్పకుండా పిల్లలను బడికి పంపి విద్యార్థుల హాజరు నమోదును పెంచే విధంగా కృషి చేయాలని కోరారు.సమావేశానంతరం దివిస్ ల్యాబొరేటరీ చౌటుప్పల్ వారు అందించిన వాటర్ బాటిల్స్ లను విద్యార్థులకు అందించారు.ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు కొండ శ్రీను, అమీనా, తల్లిదండ్రులు అరుణ,ధనమ్మ పద్మ, రమేష్ ,దుర్గ, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకరించాలి

**ప్రజాపక్షం/(మిర్యాలగూడ) దామరచర్ల** గ్రామ ప్రజల సహకారం ఉంటేనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని మండల విద్యాధికారి బాలాజీ నాయక్, పాఠశాల కమిటీ చైర్మన్ దిరావత్ బుజ్జి లింగా నాయక్‌లు అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్లేపల్లి అమ్మ ఆదర్శ పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే పిటిఎం సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు విధిగా పాల్గొని విద్యార్థుల విద్యాభ్యాసన స్థాయి, పాఠశాల మౌలిక వసతుల కల్పన, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి సూచనలు చేయాలని కోరారు. బంగారు మైసమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఒక విద్యా వాలంటీర్ ను నియమించి చదువులో వెనుకబడిన విద్యార్థులకు



ప్రత్యేక తరగతులు నిర్వహించుటకు తీర్మానించారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ మాలోతు జనార్ధన్, మాజీ ఎంపిటిసి దిరావత్ శారద పాచ్చు నాయక్, వాగ్యా నాయక్, శ్రీను నాయక్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గొబ్బూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన



**ప్రజాపక్షం/చింతలపాలెం (మేళ్లచెర్వు) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కృషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ పోశం నర్సిరెడ్డి,డైరక్టర్ పోశం వీరారెడ్డి ఆదేశానుసారం మాదక ద్రవ్యాల నియంత్రణపై శనివారం విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ కమిటీ సభ్యులు దామెర్ల అంజి మాట్లాడూ మాదకద్రవ్యాలు తీసుకోవడం వలన గుండె,ఊపిరితిత్తులు,గొంతు సంబంధిత వంటి వ్యాధులు సంభవిస్తాయన్నారు.యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు.అనంతరం విద్యార్థులకు మాదక ద్రవ్యాల నియంత్రణపై డిబేటింగ్ నిర్వహించి వారికి బహుమతులుఅందజేశారు.కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటరెడ్డి, నారపరెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## అనాథాశమంలో అన్నదానం



**ప్రజాపక్షం/అనంతగిరి :** మండల కేంద్రానికి చెందిన దేవాదాయ శాఖ మాజీ చైర్మన్ గోళ్ళ వీరబాబు కుమార్తె గోళ్ళ పూజిత జన్మదిన సందర్భంగా శనివారం కోదాడలో పట్టణంలోని అమ్మానాన్న అనాధశ్రమంలో తన జన్మదిన వేడుకలను జరుపుకుని అనాథ పిల్లలకు అన్నదానాన్ని నిర్వహించి తన ధాతృత్వాన్ని చాటుకుంది.ఈ సందర్భంగా అనాధశ్రమం వ్యవస్థాపకులు శనగాల రాధాకృష్ణ మాట్లాడుతూ పూజిత తన జన్మదిన వేడుకలు అనాధలతో కలసి జరుపుకోవాలనే ఆలోచన రావడం అభినందనీయమన్నారు.

## సీనియర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల ఏజీపీల నియామకం





**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** స్థానిక సీనియర్,జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల ఏజీపీగాలుగా నట్టే సత్యనారాయణ,బానోతు సురేష్ నాయక్‌లను నియమిస్తూ సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.వారు మాట్లాడుతూ తన నియమాకానికి సహకరించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,బార్ అసోసియేషన్ అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు సాముల రాంరెడ్డి,జక్కుల వీరయ్య,అంబటి శ్రీనివాసరెడ్డి,నారపరాజు శ్రీనివాస్, కుక్కడపు బాలకృష్ణ,చనగాని యాదగిరి,వట్టికూటి అంజయ్య, బార్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కేజిబివి పాఠశాల ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/చందంపేట:** మండలంలోని కేజిబివి పాఠశాలను శనివారం మండల తహశీల్దార్ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశిలించి వార్డెన్ కవితను వివరాలు అడిగి తెలుసుకొని విద్యార్థులకు చేసిన వంటలను పరిశీలించి అభినందించారు. పదవ తరగతి విద్యార్థులకు బోర్డు పరీక్షలకు ఏ విధంగా ముందుకు వెళ్ళాలి అని సూచించి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి చదువులో రాణించాలని ఎటువంటి ఇబ్బందుల కలిగిన ఉపాధ్యాయులను లేదా తమను సంప్రదించాలని సూచించారు. విద్యార్థుల చదువుతో పాటు ఆటలు కూడా ముఖ్యమని పాఠశాల చుట్టు ఉన్న పిచ్చి మొక్కలు తీసివేసి ఆటలకు అనుగుణంగా గ్రౌండ్‌ను తయారు చేయాలని సూచించారు.ఎంపిడివో లక్ష్మి , గిర్ధావర్ నజీర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీను, ఆపరేటర్ అనిల్ పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బిసి సొరంగానికి నిధులు కేటాయించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ :** నల్లగొండ జిల్లాకి శాశ్వత నీటి పరిష్కారానికి ఎస్ఎల్‌బిసి సొరంగమే శరణ్యమని, ఈ సొరంగానికి రాబోయే శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో తగిన నిధులు కేటాయించి యుద్ధప్రాతిపదికన కాలపరిమితి నిర్ణయించి పూర్తి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి,సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నాడు ఎస్ఎల్‌బిసి సొరంగం పనులను సిపిఎం ప్రతినిధి బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనులను జెపి అసోసియేట్స్‌ను అడిగి తెలుసుకున్నారు. 2023 శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పూర్తి చేస్తుందని జిల్లా ప్రజలకు వాగ్దానం చేశారని గుర్తు చేశారు. గతంలో కేటాయించిన బడ్జెట్ కంటే ఎక్కువ నిధులను కేటాయించి పూర్తి చేయాలని అన్నారు. సుమారు ఇప్పటి వరకు సొరంగం పనులు 34.37 కిలోమీటర్లు తవ్వారని ఇంకా 9.5 కిలోమీటర్లు తవ్వాల్సి ఉందని అన్నారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 8 మాసాలు కావస్తున్న జిల్లా మంత్రులు ఈ ప్రాజెక్టు పూర్తికి కావల్సిన చర్యలు తీసుకోలేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లా పర్యటన సందర్భంగా పాలమూరు, రంగారెడ్డి, డిరడి ఎత్తిపోతల పథకము గురించి ప్రస్తావించారు తప్పా యస్‌యల్‌బిసి సొరంగం గురించి మాట్లాడలేదన్నారు. నల్లగొండ జిల్లా ప్రజలు దశాబ్దాల పాటు సాగించిన పోరాటాల ఫలితంగా ఎస్ఎల్‌బిసి ఆచరణ రూపం దాల్చిందన్నారు.ఇప్పటికైనా పూర్తి చేసేందుకు ఈ నెల 23 నుంచి జరుగబోయే శాసనసభ బడ్జెట్ సమావేశాలలో ప్రాజెక్టు పూర్తికి తగిన నిధులు కేటాయించడం, కాలపరిమితి నిర్ణయించి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, నిర్లక్ష్యం చేస్తే ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ఉద్యమం చేపడుతామన్నారు.ఈ పరిశీలన కార్యక్రమంలో సిపిఎం నాయకులు బొంతల చంద్రారెడ్డి,




తుమ్మల వీరారెడ్డి, డబ్బికార్ మల్లేశం, బండ శ్రీశెలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, కె.నాగిరెడ్డి, సిహెచ్. లక్ష్మీనారాయణ, వి.వెంకటేశ్వర్లు, కంబాలపల్లి ఆనంద్, వెంకటయ్య, ఎమ్‌డి.సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, దండెంపల్లి సత్తయ్య, ఊట్కూరి నారాయణరెడ్డి, తుమ్మల పద్మ, మల్లం మహేశ్, కొండా అనురాధ, రాగిరెడ్డి మంగారెడ్డి, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, నన్నూరి వెంకటరమణారెడ్డి, ఎం.భిక్షం, ఎన్.సైదులు పాల్గొన్నారు.

## ఏకకాలంలో రుణమాఫీ చేసినఘనత కాంగ్రెస్‌దే



**ప్రజపక్షం/భూదాన్ పోచంపల్లి:** రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాశ్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకొని నిధులను విడుదల చేసిన సందర్భంగా శుక్రవారం రాత్రి మున్సిపల్ పరిధిలో ఒకటో వార్డు రైతులు, ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి ఫ్లెక్సీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డ్ అధ్యకుడు నార్ల కంటి రామ్ రెడ్డి, రెండవ వార్డ్ అధ్యకులు ఇటమోని మహేష్, ఇటమోని నరేందర్, సప్పిడి చంద్ర శేఖర్ రెడ్డి, సన్న నర్సింహా, పుట్టపాక రమేష్, బండారు శేఖర్ రెడ్డి, జంగా రెడ్డి, గోదాసు శ్రీశైలం, సిద్ధగోని మహేష్, కొండమడుగు శ్రీకాంత్, రవి, అశోక్, కొమ్ము జగన్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గంజాయి మత్తు పదార్థాల పట్ల అవగాహన

**ప్రజాపక్షం/చండూరు :** గంజాయి ,మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై పుల్లెంల పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ ఆద్వర్యంలో ప్రతి పేద విద్యార్థికి విద్యను అభ్యసించేందుకు కావలసిన మౌళిక సదుపాయాలను కల్పిస్తూ అందులో భాగంగానే శనివారం చండూరు మండలం పుల్లెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణ పై స్టూడెంట్ కేరీర్ అడ్వైజర్ వివేక్ ముత్తోజు అవగాహన కల్పించారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలు వాడటం వల్ల వచ్చే నష్టాలపై, అదే విధంగా పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు ఏ విధంగా




సాధించవచ్చు నే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి సరస్వతీ, కస్తూరి ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్ రెడ్డి, బొబ్బల మురళి మనోహర్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**ప్రజాపక్షం/చౌటుప్పల్:** రాష్ట్ర ప్రభుత్వం ఏక కాలంలో రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీ చేసినందుకు చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు ముఖ్యమంత్రి రెవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గ్రామ మాజీ సర్పంచ్,కాంగ్రెస్ మండల నాయకులు జాల మల్లేష్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన దాఖలాలు లేవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలన చేస్తున్న తెలంగాణలో ముఖ్యమంత్రి రైతులకు రుణమాఫీ చేయడం దేశ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. ప్రజాపాలనలో రైతులకు పెద్దపీట వేశారనడానికి రుణమాఫీయే నిదర్శనమని అన్నారు. రానున్న కాలంలో తెలంగాణలోని ప్రతి ఒక్క పేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కొంతం వెంకట్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మునుగాల శివాజీరెడ్డి, నాయకులు మారసాల శ్రీకాంత్,ఎన్నపల్లి రవీందర్‌రెడ్డి,రైతులు మునుగాల వెంకట్‌రెడ్డి, మారసాల రాములు, కొంతం శేఖర్‌రెడ్డి, ఎన్నపల్లి ముత్తిరెడ్డి, గండికోట లింగయ్య పాల్గొన్నారు.

# రైతుకు రుణమాఫీ అందేలా కృషి చేసే బాధ్యత అందరిది

### డిసిసి ఉపాధ్యక్షులు కల్లెం రాఘవరెడ్డి

**ప్రజాపక్షం/భూదాన్‌పోచంపల్లి:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతులకు ఏకకాలంలో మాఫీ చేస్తున్న రెండు లక్షలను అర్హులైన రైతులందరికీ అందేలా కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు కార్యకర్తలందరూ కృషి చేయాలని ఆ పార్టీ డిసిసి ఉపాధ్యక్షులు కల్లెం రాఘవరెడ్డి కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల ఖాతాలో మొదటి విడతగా లక్ష రూపాయలను జమ చేస్తున్న నేపథ్యంలో రైతులు పడుతున్న ఇబ్బందులను అధిగమించడానికి శనివారం ఆయన ఆ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ భూ నిర్వాసితులతో కలిసి పట్టణ కేంద్రంలో విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏవో కొన్ని అనివార్య కారణాలవల్ల కొంత మంది రైతులకు రుణ మాఫీ కానట్లయితే ఆయా రైతుల వివరాలను సేకరించి వా రికి అవగాహన కల్పించి సమస్యను పరిష్కరించి రు ణం మాఫీ అయ్యేటట్లు బాధ్యతగా పనిచేయాలని కో రారు. అన్ని రకాల వర్గాలకే కాక ప్రధానంగా రైతులకు వ్యవసాయానికి ప్రయోజనం చేకూరే విధంగా నిర్ణయాలు



తీసుకుంటూ రైతు పక్షపాతిగా రేవంత్ రెడ్డికి కేంద్ర రాష్ట్ర కాంగ్రెస్ నాయత్వానికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమాలను గ్రామ గ్రామాన నిర్వహించాలని పిలుపునిచ్చారు. గౌరెల్లి భద్రాచలం నాలుగు వరుసల ఎక్స్ప్రెస్ హైవేలో భూమి కోల్పోతున్న రైతుల బాధలు అర్థం చేసుకొని రంగారెడ్డి జిల్లాలోని రైతులకు ఇచ్చిన పరిహారం మాదిరిగా ఇక్కడ ప్రాంత రైతులకు కూడా మార్కెట్ విలువ ఆధారంగా నష్టపరిహారాన్ని ఇచ్చి ప్రభుత్వం కానీ జాతీయ రహదారుల అథారిటీ ఆదుకోవాలని న్యాయం చేయాలని కోరారు. పాతకాలం భూ రికార్డుల ద్వారా ఆధారంగా టెక్నికల్ పాయింట్ ను ఆసరాగా చేసుకొని ఓకే రహదారి రెండు జిల్లాలను తాకుతూ వెళుతున్నప్పుడు ముఖ్యంగా పిల్లాయి పల్లి గ్రామంలో రంగారెడ్డి జిల్లా యాదాద్రి జిల్లాకు చెందిన పక్క ప్రక్కన ఉన్న భూములకే ఇంత వివక్షత చూపి తక్కువ నష్టపరిహారం ఇచ్చి రైతులను అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి గ్రామంలో ఎకరానికి దాదాపు కోటి రూపాయల మార్కెట్ విలువ పలుకుతుందని అన్నారు. గ్రామాలను యూనిట్గా తీసుకొని ప్రభుత్వ ధర ప్రకారం కూడా నాలుగైదు రెట్లు పెంచి రైతులకు నష్టపరిహారం కావాలనీ లేదా మండలంలో రైతులకు సరిపడా ప్రభుత్వ భూమి ఉన్నందున ధర్మారెడ్డి పల్లి నుంచి పిల్లాయిపల్లి వరకు భూమి కోల్పోతున్న ఆయా గ్రామాల రైతులకు నష్టపరిహారం బదులుగా శాతం ప్రకారం ప్రభుత్వ భూమిని రైతులకు ఇచ్చైనా న్యాయం చేయాలని ప్రధానంగా డిమాండ్ చేశారు. కాగా మండల పరిషత్ కార్యాలయంలో భూ నిర్వాసితుల సమావేశం జరిగింది. పిల్లాయి పల్లి గ్రామంలో 30ఎకరాలు కోల్పోతున్న రైతులు 57, జగత్ పల్లి గ్రామంలో 10.6 ఎకరాలు కోల్పోతున్న రైతులు 25 మంది పాల్గొన్నట్లు ఆర్డీవో శేఖర్ రెడ్డి తెలిపారు.

## సూపరింటెండెంట్ మృతదేహానికి నివాళి



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** నార్కట్ పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయములో సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న కోమటి ప్రదీప్ కుమార్ శుక్రవారం రాత్రి హఠన్మారాణానికి గురైన్నారు. నార్కట్ పల్లి మాజీ ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి వారి నివాసమైన హైదరాబాద్ లో మృత దేహానికి పూల మాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సూపరిండెంట్ ప్రదీప్ కు భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు. మృతదేహానికి నివాళి లు అర్పించిన వారిలో వారిలో మాజీ ఎంపిటిసి పుల్లంల ముత్యాలు, మాజీ కోఆప్షన్ మెంబెర్ వాజీద్,మండల పంచాయతీ కార్యదర్శులు, జర్నలిస్ట్ లు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 21న వైద్య శిబిరం

**ప్రజాపక్షం/రామన్నపేట:** 21న మండల కేంద్రంలోని మదర్ థెరిస్సా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో నల్లగొండలోని రోహిత్ చెవి, ముక్కు, గొంతు, కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఈఎన్‌టీ వైద్యుడు ఇమ్మానుయేల్ తెలిపారు. ఈ శిబిరంలో ఉచిత కంటి, చెవి, ముక్కు, గొంతు, విని కిడి పరీక్షలు, ఎండోస్కోపి పరీక్షలు ఆయా వైద్యులు చేయనున్న ట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా సిఈఓ,ఎస్. శోభరాణి



**ప్రజాపక్షం/చౌటుప్పల్:** రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మండల, గ్రామాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారిని ఎస్.శోభరాణి అన్నారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం మాట్లాడుతూ వర్షాల కాలంలో గ్రామాల పరిసరాలను శుభ్రంగా ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్,ఆయిల్ బాల్స్ అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.ప్రమోద్‌కుమార్, ఎంపిఓ కె.నర్సింగరావు,పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య కార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/భువనగిరి:** మత్స్య కార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మత్స్య కార్మిక శాఖ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చెక్క వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నేమైన వెంకటేశం, బిసి రాష్ట్ర నాయకులు బోలాగని సత్య నారాయణ, కల్లెం క్రిష్ణ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కి వితపత్రం అందజేశారు.వారు మా ట్లాడుతూ మత్స్య కార్మికులకు చేతివలలు ఉచితంగా ఇవ్వాలని, వాహనాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. చెరువులని పూడిక లు మట్టి, చెరువులను పెద్దగా చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మత్స్య జిల్లా అధ్యక్షులు ఈగల లింగం, సింగర్తి శంకర్, పుల్లూరి పద్మ, తుమ్మల జ్యోతి, సోమేశ్వరి, అంజయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అహంకారపూరిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో రాజ్యాంగాన్ని అవమానించిన తీరు ప్రజలకు తెలుసు

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**ప్రజాపక్షం/భువనగిరి :** రాజ్ భవన్ కేటీఆర్ మాట్లాడిన మాటలపై ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తీవ్రంగా ఖండించారు. శనివారం యాదగిరి గుట్టలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీర్ల ఐలయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు గవర్నర్‌ను కలవడానికి సిగ్గుండాలన్నారు. అసలు గవర్నర్ వ్యవస్థ పై బీఆర్ఎస్ నాయకులకు నమ్మకం ఉందా.. అని ప్రశ్నించారు.? అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్‌ను అనేక విధాలుగా కేసీఆర్ అవమానించి తీరు మండిపడ్డారు. రాజ్ భవన్ గేటు కూడా దాటకుండా గవర్నర్ ను అనేకసార్లు అగౌరవ పర్చారని. అలాంటి బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు రాజ్యాంగాన్ని రక్షించాలని గవర్నర్ ఆశ్రయించడం సిగ్గు చేటన్నారు. తెలంగాణలో రాజ్యాంగంపై దాడి జరుగుతుందని బీఆర్ఎస్ నేతలంటున్నారని, తెలంగాణలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాకుండా కల్వకుంట్ల రాజ్యాంగాన్ని అమలు చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు.? రాజ్యాంగానికి ఏ మాత్రం విలువ ఇవ్వకుండా నియంతృత్వ పాలన చేసినందుకే ప్రజలు తిరస్కరించినా ఇంకా సిగ్గు రాలేదన్నారు. రాజ్యాంగాన్ని ఖననం చేసింది కల్వకుంట్ల కుటుంబం కాదా అని ప్రశ్నించారు. ఫిరాయింపులకు పాల్పడుతున్నారని రాజ్ భవన్ ముందు కేటీఆర్ గొంతు చించుకుంటున్నారని, పదేళ్ల పాటు ఆయన గొంతు ఎందుకు మూగబోయిందని విమర్శించారు. తెలంగాణలో ప్రతిపక్షాలే లేకుండా కేసీఆర్ చేయడానికి ప్రయత్నించినప్పుడు కేటీఆర్ మౌనవ్రతం పాటించారాన్నారు.? ఫిరాయింపులపై ఫిర్యాదు చేయడానికి కేటీఆర్, బిఆర్ఎస్ నాయకులకు సిగ్గు లేదన్నారు. ఒక పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను మంత్రులుగా అదే రాజ్ భవన్‌లో ప్రమాణం చేయించినప్పుడు రాజ్యాంగం గుర్తుకు రాలేదా అన్నారు. ప్రొటోకాల్ గురించి కేటీఆర్ తెగ గింజుకుంటున్నాడని, మీరు అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ విషయంలో కూడా ప్రొటోకాల్ ఎందుకు గుర్తుకు రాలేదన్నారు. నిరుద్యోగుల డిమాండ్ల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు.పదేళ్లలో నోటిఫికేషన్లు ఇవ్వకుండా నిరుద్యోగులను రోడ్ల మీదకు తీసుకువచ్చింది మీరు కాదా అని ప్రశ్నించారు. గవర్నర్ దగ్గరకు పోయి నా రాష్ట్రపతి దగ్గరికి పోయినా బీఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారాన్ని ఎవరూ నమ్మరని, వారిపట్ల ఎలాంటి స్పందన ఉండదన్నారు. తెలంగాణ ఇమేజ్‌ను దెబ్బతీయడానికి కల్వకుంట్ల చేస్తున్న కుట్రలు ఫలించవని ఇప్పటికైనా ప్రజలిచ్చిన తీర్పు మేరకు కట్టుబడి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు సహకరించాలని, లేనిపక్షంలో కల్వకుంట్ల కుటుంబానికి శంకరగిరి మాన్యాలే దిక్కని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మదుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ పై అవగాహన




**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర శివారులో గల రాయగిరి ప్రాంతాల్లో ఉన్న యూనిటీ ఫార్మసీ కళాశాలలో జిల్లా న్యాయమూర్తి పోలీస్ ఆధ్వర్యంలో ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా సివిల్ కోర్టు న్యాయమూర్తి శ్రీడీ నాగేశ్వరరావు మాట్లాడుతూ ర్యాగింగ్ అనే భూతం విద్యార్థి విద్యార్థుల భవిష్యత్తుని విచ్ఛిన్నం చేస్తున్నాయని తెలిపారు. విద్యార్థులకు తెలియని ఎన్నో చట్టాలు ఉన్నాయని, తెలిసి తెలియని వయసులో వారి వాటి గురికావద్దు అని అన్నారు. విద్యార్థుల తండ్రులు వారిని కష్టపడి చదివిస్తున్నారని, మీరు భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని అంతేగాని ర్యాగింగ్ శిక్షలకు గురి కావద్దని వివరించారు. ఈకార్యక్ర మానికి అతిథిగా విచ్చేసిన భువనగిరి ఏసిపి రవి కిరణ్ మాట్లాడుతూ ర్యాగింగ్‌పై ఉండే చట్టాలు, కఠినమైన శిక్షల గురించి వివరించారు. యూనిటీ కళాశాల చైర్మన్ ఏ.ప్రభాకర్ రెడ్డి, భువనగిరి బార్ అసోసియేషన్ బి.హరినాథ్, చీఫ్ లిగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సరగడ జైపాల్ రెడ్డి, యూనిటీ కళాశాలల పి.గోవర్ధన్ రెడ్డి, కళాశాల అద్యపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయాలి

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:**ముదిరాజులకు ఇచ్చినటువంటి అభయ హస్తం హామీలు అమలు చేయాలని మాజీ మున్సిపల్ చైర్మన్‌లు పెంట నరసింహ, ఎన్నబోయిన ఆంజనేయులు తెలిపారు. రాష్ట్ర ముదిరాజ్ సంఘం పిలుపుమేరకు భువనగిరి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ముదిరాజులను బీసీ డీ నుండి బీసీ ఏకు వెంటనే మార్చలని, ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పరచి 1000 కోట్ల నిధులు మంజూరు చేయాలన్నారు. చెరువులు,కుంటలపై ముదిరాజ్,బెస్తలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ చట్టం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లెపాటి బాలయ్య, ఇట్టబోయిన గోపాల్, ఎనబోయిన జాంగిర్, ఉడుత భాస్కర్, ఎనబోయిన సత్యనారాయణ, డొప్ప వెంకటేష్, పీటల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# మొక్కల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు



**ప్రజాపక్షం/చౌటుప్పల్:** మొక్కలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చౌటుప్పల్ మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. వన మహోత్సవంలో భాగంగా చౌటుప్పల్ మునిసిపల్ కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలలో మొక్కలు నాటారు. పాఠశాలలోని విద్యార్థినిలు పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అడవుల శాతం పెంచడం కోసం వన మహోత్సవ కార్యక్రమం చెపట్టడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు విధిగా మొక్కలను నాటి దాని పరిరక్షణ కూడా చూసుకోవాలని అన్నారు. మొక్కలు జీవ కోటికి మూలాధారమని పేర్కొన్నారు. మొక్కలను విరివిగా నాటి పెంచడం వల్ల వాతావరణ సమతుల్యత ఎర్పడుతుందని అన్నారు.మొక్కలను నాటాడం వల్ల వర్షాలు విరివిగా కురుస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ వెంకటేశ్వర నాయక్, కౌన్సిలర్లు కోయ్యడ సైదులు,ఎండి.బాబాషరీప్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, నాయకులు ఉబ్బు వెంకటయ్య, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి,బాలరాజు, లింగస్వామి,ప్రిన్సిపల్ సరోజ,విద్యాకమిటీ చైర్మన్ చింతల సాయిలు తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా బూడిద బిక్షమయ గౌడ్ పుట్టినరోజు వేడుకలు





**ప్రజాపక్షం /భువనగిరిరూరల్:** ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకలు శనివారం ప్రకాష్ గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, బూడిద బిక్షమయ్య గౌడ్‌ను శాలువాలతో సన్మానంచి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్, వలిగొండ మాజీ ఎంపీటీసీ పల్సం రమేష్, మాధ శంకర్ గౌడ్, లింగరాజ్పల్లి మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూర్ (యం):**
మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకల సందర్భంగా మండల నాయకులు బిక్షమయ్యగౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ మండల బీసు చందర్ గౌడ్, మండల నాయకుడు కోరే బిక్షపతి, పంజాల వెంకన్న, మామిడి శ్రీనివాస్ రెడ్డి, కోరె వెంకన్న, గద్దాసు లింగయ్య, లోడి శ్రీను , సోలిపురం అరుణ తదితరులు పాల్గొన్నారు.

## దేశ్‌ముఖిసాయి బృందావనంలో నేడు గురు పౌర్ణమి వేడుకలు


**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:**మండల పరిధిలోని దేశ్ ముఖి గ్రామంలో ఉన్న సాయి బృందావనంలో నేడు గురు పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఫౌండర్ చైర్మన్ ఘంట నారాయణస్వామి గురూజీ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా సాయిబాబాకు శ్రీపాద వల్లభ స్వామి నరసింహ సరస్వతి స్వామి, సమర్థ స్వామిలకు ప్రత్యేక అభిషేకాలు పూజలు అర్చనలు నిర్వహించి అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర నలుమూలల నుంచి అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే పోచంపల్లి పట్టణ కేంద్రంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో నేడు గురు పౌర్ణమి వేడుకలు జరగనున్నట్లు దేవాలయ చైర్మన్ ధర్మకర్తలు చెప్పారు. ఈ సందర్భంగా సాయిబాబాకు ఆలయ మూలవిరాట్లకు విశేష పూజలు ఏకనామస్మరణ అనంతరం గురు ప్రసాదం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. చైర్మన్ కడవేరు వెంకటేశం ఉపాధ్యక్షులు భోగ విజయ్ కుమార్ ధర్మకర్తలు వారి వెంట ఉన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి అన్నారు. శనివారం ఆయన స్తానికంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2లక్షల రుణ మాఫీలో భాగంగా రూ.1లక్ష రుణమాఫీ చేసిందని ఆగస్టు చివరి లోపు మరో రూ.1లక్ష మాఫీ చేయడం జరుగుతుందన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## వక్ఫ్‌బోర్డు చైర్మన్‌ను కలిసిన పృథ్వీరాజ్



**ప్రజాపక్షం/ రామన్నపేట:** 2003లో ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడిగా పనిచేసిన సయ్యద్ అజ్మత్‌ఉల్లాహుస్సేన్ నాడు ఎన్ఎస్‌యుఐ తనను ఎంతగానో ప్రోత్సహించారని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యదర్శి గోదాసు పృద్వీరాజ్ అన్నారు. శనివారం అజ్మత్‌ఉల్లాహుస్సేన్ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్‌గా ఎన్నిక కావడంతో హైద్రాబాద్‌లో ఆయనను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ సాల్వేరు రోజాలింగం ఉన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న

## మార్కండేశ్వర స్వామి దేవాలయ కమిటీ



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న మార్కండేశ్వర స్వామి దేవాలయం కమిటీ తీరును నిరసిస్తూ శనివారం దేవాలయ సభ్యులు చైర్మన్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. గత సంవత్సరం జరిగిన దేవాలయ సర్వసభ్య సమావేశంలో జరిగిన అనాలోచిత ఆలయ నియమావళికి వ్యతిరేకంగా కమిటీని ఏడాది పాటు పొడిగింపు చేశారని ఆరోపించారు. ఆలయ నియమ నిబంధనలు రూపొందించి ట్రస్ట్ రిజిస్ట్రేషన్ చేయుటకు ఏకగ్రీవంగా తీర్మాణించిన దానిని నేటికీ అమలు చేయలేదని విమర్శించారు. తొమ్మిది మందితో కూడిన కమిటిని పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షులు సీత శ్రీరాములు, ఆలయ చైర్మన్‌బడుగు చండికేశ్వర్, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ చిట్టిపోలు శ్రీనివాస్‌ల సమక్షంలో ఏర్పాటు చేసిన కమిటీ ఇప్పటి వరకు ఒక్క సారి కూడా పిలవకుండ తాత్సారం చేశారని ధ్వజ మెత్తారు. సర్వసభ్య సమావేశంలో చేసిన తీర్మాణాన్ని అమలు చేయవలసిన బాధ్యత ప్రస్తుత దేవాలయ కమిటీదన్నారు. ఆలయ కోశాధికారి మంగళంపల్లి రాజా రమేష్ మాజీ దేవాలయ చైర్మన్ కర్నాటి పాండు,భోగ సిద్ధిరాములు,భోగ స్వామి గాడిపల్లి పరమేశ్వర్,చిక్క కృష్ణ, పుప్పాల నాగేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం మాబాధ్యత

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించడమే మా ప్రభుత్వ బాధ్యతని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మండలంలోని పెద్దరావులపల్లి గ్రామానికి చెందిన పలా లక్ష్మి నర్సిరెడ్డికి పేరున అత్యవసర చికత్స నిమిత్తం మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు రూ 2.50 లక్షలను బాధిత కుటుంబ సభ్యుల తరపున ఆయన పాల నర్సిరెడ్డికి అందజేశారు. మాజీ ఏంపిటీసి చిలుక బుచ్చయ, గ్రామ శాఖ అధ్యక్షుడు మోతే బాలు, యూత్ కాంగ్రెస్ ఉపా అధ్యక్షుడు వర్కలా బాలుచందర్, చేగురి ప్రభాకర్, కందల కృష్ణ, జడల శివ,గురల గణేష్, ఏనుగు సుదర్శనరెడ్డి మాజీ సర్పంచ్ కొమ్ముబిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.